

# నిరుపయోగంగా చెత్త సంపద కేంద్రాలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 16**

చంద్రశేఖర పురం మండలంలోని పంచాయతీలలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వాహణతో పాటు చెత్త నుండి సంపద సృష్టించాలని లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2014 టిడిపి అధికారములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు, డంపింగ్ యార్డులు నిరుపయోగముగా ఉన్నాయి. గత ప్రభుత్వము చెత్త సంపద కేంద్రాలు, డంపింగ్ యార్డ్ లు నిర్వహణ పట్టించుకోకపోవడంతో అవి కొన్ని పంచాయతీల్లో శిథిలావస్థకు చేరాయి. ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టి షెడ్లు, గదులు, తొట్లు ఏర్పాటు చేసి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి సంపద సృష్టించాలని లక్ష్యంతో పారిశుద్ధ్య కార్మికుల ద్వారా తడి పొడి చెత్తలను తరలించి సంపద తయారు కేంద్రాల్లో వేరువేరుగా వాటిని ప్రాసెస్ చేసి వానపాములను వినియోగించి ఎరువులు తయారు చేసి ఆ ఎరువులను గ్రామాలలోని రైతులకు విక్రయించి రైతుల ద్వారా వచ్చిన నగదును పంచాయతీ నిర్వాహనకు వినియోగించుకొనుటకు మంచి ఆలోచనతో కార్యాచరణ చేపట్టారు కానీ ప్రభుత్వము నిర్మాణం చేపట్టిన క్షేత్ర స్థాయిలో ఎక్కడ వినియోగం లేక గ్రామాలలోని రోడ్ల ప్రక్కన మరియు కాళీ ప్రదేశాలలో పడేసి కాల్చి వేస్తున్నారు. లక్షలు వెచ్చించి చెత్త డంపింగ్ యార్డ్ లు నిర్మించినప్పటికీ కొన్ని చోట్ల గోడలు పగిలి నెర్రిలు, తొట్టిలు పగిలి శిథిలావస్థకు చేరాయి మరికొన్ని చోట్ల చిల్ల చెట్లు పెరిగి నిరుపయోగముగా ఉన్నాయి, డోర్లు కిటికీలు చెదులు పెట్టి దెబ్బతిన్నాయి ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి నిరుపయోగంగా ఉన్న చెత్త సంపద కేంద్రాలను పరిశీలించి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొచ్చి పంచాయతీలకు ఆదాయం సమకూర్చడంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పలువురు ప్రజలు కోరారు.

# పెన్ పవర్ ప్రకాశం

# యువనేత నారా లోకేష్‌తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

- పర్చూరు నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా నిలపాలి
- టిడిపికి కంచుకోటగా పర్చూరు నియోజకవర్గం
- అభివృద్ధి సంక్షేమ పథకాలలో పర్చూరు భేష్
- అభివృద్ధి, సంక్షేమానికి పూర్తి సహకారం
- హామీ ఇచ్చిన అన్ని పథకాలు అమలు చేద్దాం
- సీఎం పర్యటన విజయవంతం పట్ల ఏలూరికి అభినందనలు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 16**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , విద్య ఐటి మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ తో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బేటి అయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి సంక్షేమం తీరుతెన్నులు, పర్చూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పార్టీ నిర్మాణం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపాలని, పర్చూరు రోల్ మోడల్ గా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రభుత్వం నుంచి పర్చూరు నియోజకవర్గానికి తొలి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం పట్ల మంత్రి లోకేష్ ఎమ్మెల్యే ఏలూరిని అభినందించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పి 4 పథకం అమలు చేసిన విధానం పట్ల ప్రశంసలు జలు కురిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి పలు సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో సీఎం చంద్రబాబు సమస్యలపై సానుకూలంగా స్పందించారని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారని వివరించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రధానంగా చిన్నగంజాం మోటుపల్లి సముద్ర తీర ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ పోర్టు , ఓడల తయారీ పరిశ్రమ, నేషనల్ హైవే లను కలుపుతూ నూతన జాతీయ రహదారులు, నూతన మార్కెట్ యార్డుల నిర్మాణం, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం, రెవిన్యూ డివిజన్ కార్యాలయం, ఆటోనగర్ నిర్మాణం, తదితర అంశాలపై మంత్రి లోకేష్ తో ఎమ్మెల్యే ఏలూరి చర్చించారు. పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వివరించారు.

# గృహ నిర్మాణ లబ్ధిదారులు సొంత ఇంటికలను సాకారం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా**





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఏప్రిల్ 16**

గృహ నిర్మాణ లబ్ధిదారులకు యూనిట్ విలువ రూ. 1.80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి (ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తోందని, కావున లబ్దిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈఅదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటికల సాకారం



చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం కనిగిరి మున్సిపల్ పరిధిలోని అర్బన్ హౌసింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా, స్థానిక శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా హౌసింగ్ కాలనీలో జరుగుతున్న గృహ నిర్మాణాల పురోగతి వివరాలను హౌసింగ్ శాఖ అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ అర్బన్ హౌసింగ్ కాలనీలో 1390 ప్లాట్స్ వేయగా, 544 మందికి ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని, అందులో 128 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగా, మిగిలిన ఇల్లు నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా లబ్ధిదారులతో మాట్లాడుతూ గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీలకు అధనంగా రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి(ఆదివాసి గిరిజనులకు) లకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తోందని తెలిపారు. కావున లబ్దిదారులందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ది సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటికల సాకారం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ కాలనీవాసులు అంతర్గత రహదారులు నిర్మించాలని, మంచినీటి సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ వారికి విన్నవించగా, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సదరు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహం నిర్మాణ లబ్ధిదారులకు అదనంగా ఇస్తున్న ఆర్థిక సహాయం వివరాలను లబ్ధిదారుల్లో అవగాహన కల్పించి త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటిస్, సమన్వయంతో కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ, కనిగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీ అబ్దుల్ గఫూర్, ఆర్డిఓ శ్రీ కేశవర్ధన్ రెడ్డి, హౌసింగ్ పిడి శ్రీ శ్రీనివాస ప్రసాద్, ఎంపిడిఓ, తహసీల్దార్, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీ వలలో తహసిల్దార్ .. విఆర్ఓ

**- రూ. 90,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసిబి డిఎస్పీ**

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 16**

అధికారిక పనికి 90,000 రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మద్దిపాడు తహసీల్దార్ ఎం సుజన్ కుమార్, దొడ్డవరం విఆర్ఓ కొప్పోలు అంకమ్మరావు లను బుధవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పీ ఎస్. శిరీష తెలిపిన వివరాల మేరకు దొడ్డవరం గ్రామానికి చెందిన వల్లపు అంకమ్మరావు భార్య వల్లపు అంకమ్మ ఇటీవల మరణించడం జరిగినది. అయితే లేటు డెత్ సర్టిఫికెట్ పొందేందుకు తహసిల్దార్ కార్యాలయంలో లంచం డిమాండ్ చేయడం జరిగింది. ఫిర్యాదు దారుడు లంచం ఇచ్చేందుకు ఇష్టపడకపోవడంతో డబ్బు ఇవ్వందే పని జరగదని కార్యాలయం అధికారులు తెలిపారు. దీంతో



ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరిగింది. వారి సూచనల మేరకు వీఆర్వో.. తహసీల్దార్ తో మాట్లాడి 90,000 రూపాయలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ ఒప్పందం మేరకు డెత్ సర్టిఫికెట్ వచ్చిన తరువాత సర్టిఫికెట్ అతనికి ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఫిర్యాదారుడు బుధవారం వారిని కలిసి 90,000 లంచం ఇవ్వటం జరిగింది. దీంతో ఏసీబీ డిఎస్పీ తన సిబ్బందితో కలిసి తహశీల్దార్ ఆదేశాల మేరకు విఆర్ఓ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా వారిని పట్టుకోవడం జరిగినది. దీంతో ఇరువురిని అదుపులోకి తీసుకొని గురువారం న్యాయస్థానంలో ప్రవేశ పెట్టడం జరుగుతుందని అని తెలిపారు. డీఎస్పీ వెంట ఏసీబీ సీఐ, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

# మాజీ మంత్రి వర్సెస్ ఎమ్మెల్యే

**యర్రగొండపాలెంలో రాజకీయ తాపత్రయం**

**సోషల్ మీడియాలో మాజీ మంత్రి పై ఆరోపణలు**

**రోజుకోక పోస్ట్ పెడుతున్న ఎమ్మెల్యే అనుచరులు**

**నియోజకవర్గంలో రాజకీయ వేడి -ప్రతి పక్షంలో కుమ్ములాట**

**యర్రగొండపాలెం నియోజక వర్గంలో ఏం జరుగుతుంది..?**




**స్టేట్ పొలిటికల్ బ్యూరో, పెన్ పవర్, ప్రకాశం, ఏప్రిల్ 16:** మారిన ప్రభుత్వం, కొత్త రాజకీయ సమీకరణాల మధ్య యర్రగొండపాలెం నియోజకవర్గంలో వర్గపోరు గరిష్ఠానికి చేరుకుంది. వైసీపీ లోనూ అంతర్గత వివాదాలు వెల్లివిరుస్తున్నాయి. తాజాగా మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ పై ఆరోపణలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆయనపై రోజుకోక పోస్ట్ పెడుతూ, ఎమ్మెల్యే అనుచరులు సోషల్ మీడియా వేదికగా తీవ్ర దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పార్టీ లోపలే వర్గపోరు:** వైసీపీ లోపల విభేదాలు వేగంగా పెరుగుతున్నాయి. కొన్ని గ్రూపులు మాజీ మంత్రి సురేష్ ను లక్ష్యంగా చేసుకుని విమర్శల పరంపర మొదలుపెట్టాయి. వాట్సాప్ గ్రూపుల్లో ఆయనపై వ్యక్తిగత విమర్శలు, అవినీతి ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ఎంపీ, ఎమ్మెల్యే వర్గాల మధ్య స్వల్పకాలంలో మొదలైన విభేదాలు ఇప్పుడు పెద్ద తగాదాలుగా మారుతున్నాయి.

**సోషల్ మీడియా రాజకీయాలు:** సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఈ దాడులు పార్టీ గుట్టు చింపుతున్నాయని పలువురు అంటున్నారు. స్థానికంగా ఉన్న కొంతమంది నాయకులు, పాత్రికేయులు ఎమ్మెల్యేకు అనుకూలంగా పనిచేస్తూ, మాజీ మంత్రి పై ఆరోపణలు విస్తరింపచేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వాట్సాప్ గ్రూపుల్లోని పలు పోస్టులు ఈ వాదనకు బలంగా నిలుస్తున్నాయి.

**ఎన్నికల తర్వాత మారిన హస్తాలు:** 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాజీ మంత్రి వర్గం తాటిపర్తి చంద్రశేఖర్ కు మద్దతు ఇవ్వలేదన్న విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే చంద్రశేఖర్, సురేష్ వర్గాన్ని దూరం పెడుతున్నారని, అండగా లేకుండా వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని సమాచారం. పైకి ఏకత్వం చూపించినా, గ్రూప్ రాజకీయాలు ఆగలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**వైరల్ అవుతున్న ఆరోపణలు - పునరాగమనం భయం?...:** మాజీ మంత్రి పై అవినీతికి సంబంధించిన ఆరోపణలతో కూడిన పోస్టులు ఇటీవల ఎక్కువగా వైరల్ అవుతున్నాయి. “మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అవినీతిపై ఆధారాలు ఉన్నాయి” అంటూ స్థానిక గ్రూపుల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఇదంతా పునఃప్రవేశాన్ని అడ్డుకోవడానికే చేస్తూ ఉన్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. “ఇప్పటికే నియోజకవర్గం వదిలి వెళ్ళిన వ్యక్తి, తిరిగి వస్తాడేమోనని భయంతో ఈ విమర్శలు జరుగుతున్నాయి” అని సీనియర్ నాయకులు వ్యాఖ్యానించారు.

**సంక్షిప్తంగా:** మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ పై రోజుకో ఆరోపణ. సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యే అనుచరుల దాడి. వర్గాల మధ్య విభేదాలు ఎక్కువవుతున్నాయి. 2024 ఎన్నికల తర్వాత రాజకీయం మారిన దిశ. తిరిగి రాజకీయంగా వేదికపైకి వస్తాడేమోనని భయంతో దుష్ప్రచారం?. యర్రగొండపాలెం రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. పార్టీ లోపలే చిచ్చు రాజుకుంటుండటంతో, ప్రజలలో భిన్నాభిప్రాయాలు వెల్లివిరుస్తున్నాయి. ఈ రాజకీయ రగడ ఎటు దారితీస్తుందో వేచి చూడాల్సిందే.

# కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, కిట్స్‌లో ఇ సి ఇ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ ల్యాబ్ విజయోత్సవం








**మార్కాపురం ఆర్సి ఇంచార్జి, పెన్ పవర్ ఏప్రిల్ 16:**
కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కిట్స్ లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ ల్యాబ్ విజయవంతంగా పూర్తి కావడంతో, ఈరోజు కాలేజ్ ప్రాంగణంలో ఘనంగా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.వి. కృష్ణారెడ్డి శాఖాధిపతులు, ఫ్యాకల్టీ సభ్యులు మరియు విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఇ సి ఇ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ –"ఇన్నోవేషన్ అంటే కేవలం సిద్ధాంతాన్ని మాత్రమే కాదు, అనుభవంతో కూడిన పరిష్కారాలను రూపొందించడం. మా విద్యార్థులు ఈ ల్యాబ్ ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు, యూజర్ అవసరాలను అర్థం చేసుకొని, అనేక సాంకేతిక సమస్యలకు ఆవిష్కరణాత్మక పరిష్కారాలు రూపొందించారు. ఇది ఒక గర్వకారణం" అని పేర్కొన్నారు. ఈ ల్యాబ్‌లో విద్యార్థులు విభిన్నమైన ప్రాజెక్టులపై పనిచేశారు %--% కొంతమంది విద్యార్థులు స్మార్ట్ హెల్త్ మానిటరింగ్ సిస్టమ్, ఇంకొంతమంది గ్రామీణ మౌలిక వసతులపై ఆధారిత డిజిటల్ సొల్యూషన్లు రూపొందించారు. వారి ఆవిష్కరణలు నూతన ఆలోచనలకు దారితీసేలా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మెంటార్లు తమ మద్దతు మరియు మార్గదర్శకతను అందించి విద్యార్థులను ఉత్తమ మార్గంలో నడిపారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయబడింది. ఈ విజయోత్సవం ఒక ముగింపు కాదు, ఇది ప్రారంభం మాత్రమే అని చివరిగా అందరూ పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని వినూత్న ఆలోచనలతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

**బిజెపి నాయకులు శ్రీనివాసులు, బెల్లంకొండ విజయలక్ష్మి**



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 16**
పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు లభించే విధంగా చూడాలని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఉన్నం శ్రీనివాసులు, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మిలు కోరారు బుధవారం నాడు స్థానిక పొగాకుబోర్డును బిజెపి నాయకులు సందర్శించారు ఈ సందర్భంగా పొగాకు వేలం కార్యక్రమాన్ని బిజెపి నాయకులు పరిశీలించారు జిల్లాలోని పశ్చిమ ప్రాంత రైతులకు పొగాకు సాగు ప్రధాన పంటగా మారిందని, అందువల్ల పొగాకు రైతుల ఇబ్బందులను, వ్య యు, ప్రయాసాలను దృష్టిలో పెట్టుకుని పొగాకు బోర్డు అధికారులు, పొగాకు కంపెనీల ప్రతినిధులు రైతులకు న్యాయమైన ధరలు లభించే విధంగా చూడాలన్నారు పొగాకు రైతుల పరిస్థితులను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి, వారికి న్యాయం జరిగేందుకు తాము గట్టి కృషి చేస్తామని బిజెపి నాయకులు శ్రీనివాసులు, విజయలక్ష్మిలు చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ప్రభుత్వ న్యాయవాది షబ్బీర్‌కు ఘన సన్మానం







**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 16**
స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన షేక్ షబ్బీర్ కు బుధవారం నాడు ఘన సన్మానం జరిగింది షబ్బీర్ ప్రభుత్వ న్యాయవాదిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భాన్ని పునస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు షబ్బీర్ ను కలసే శుభాకాంక్షలు తెలియజేశారు ముందుగా షబ్బీర్ ను శాలువా, పూలదండతో సన్మానించారు ప్రభుత్వ న్యాయవాది షబ్బీర్ తన విధి నిర్వహణ ను ఎటువంటి లోటు లేకుండా నిర్వర్తించడం ద్వారా ప్రజల మన్ననలు పొందగల రనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు ప్రభుత్వ న్యాయవాది షబ్బీర్ ను కలసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు ముల్లా కుద్దూస్, మాజీ ఎంపీటీసీ నరసింహారావు, తానికొండ వెంకట్రావు, షేక్ యాసిన్, ముల్లా గౌస్, షబ్బీర్ తదితరులు ఉన్నారు.

## పొదిలిలో నేడే డయల్ యువర్ డిఎం కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 16**
పొదిలిలో గురువారం నాడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పొదిలి ఆర్ టి సి డిపో మేనేజర్ వి శంకర్రావు చెప్పారు తమ డిపో పరిధి లోని మండలాలకు చెందిన ప్రజలు, ప్రయాణికులు సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సలహాలు సూచనలు అందించాల్సిందిగా డిపో మేనేజర్ శంకర్రావు కోరారు అలాగే ఆర్టిసి సంస్థ అభివృద్ధికి కూడా అవసరమైన సలహాలు సూచనలు అందించాల్సిందిగా డిఎం సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సలహాలు సూచనలు అందించేవారు తమ సెల్ నెంబర్ 9 9 5 9 225700 కు ఫోన్ ద్వారా మాట్లాడాలని డిపో మేనేజర్ శంకర్రావు కోరారు.

## పార్థివ దేహంపై పుష్పగుచ్ఛముంచి ఘనంగా నివాలర్పించిన ముత్తుముల -భాషా మృతి పార్టీకి తీరనిలోటు





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 16**
గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజారులో స్వర్గస్తులైన టీడీపీ పార్లమెంట్ నాయకులు షేక్ పెద్ద బాషా మృతి పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. భాష మృతి సమాచారం తెలియగానే ఆయన తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఇటీవలే అనారోగ్యంతో నంద్యాలలో వైద్యశాలలో చికిత్స పొందు తుండగా నంద్యాల వెళ్లి అశోక్ రెడ్డి భాషా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని , డాక్టర్లతో సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని కూడా కోరారు.అనంతరం భాషా ను పరామర్శించి వచ్చారు. కానీ అనుకోని విధంగా భాష స్వర్గస్తులు కావటంతో అశోకరెడ్డి జీర్ణించుకోలేక పోయారు . బుధవారం భాషా గృహానికి వెళ్లి భాషా పార్థివ దేహంపై పుష్పగుచ్ఛాముంచి ఘనంగా నివాళులు అర్పించారు . కుటుంభ సభ్యులను పరామర్శించి ఓదార్చి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీ ఒకనాయకుడిని కోల్పోయిందని భాష లేని లోటు తీర్చలేనిదని అశోకరెడ్డి పేర్కొన్నారు.

## ప్రభుత్వానికి దూదేకులపై చిన్న చూపు తగదు

**పెన్ పవర్, తర్లుపాడు, ఏప్రిల్ 16**
టిడిపి ప్రభుత్వానికి అండగా ఉంటూ సాంప్రదాయ బద్ధ ఓటర్లుగా ఉన్న నూర్ భాషాలపై చిన్న చూపు తగదని రాష్ట్ర నూర్ భాషా సంఘం నాయకులు డిపి మస్తాన్ ఆవేదన వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో నూర్భాషలకు అన్యాయం జరిగిందన్నారు.. ఇప్పటికే నాలుగు ఎమ్మెల్యే- వర్ఫ్ బోర్డ్ చైర్మన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సీట్లు, ఒక మంత్రి పదవి, ప్రభుత్వ సలహాదారుతో పాఆంధ్రప్రదేశ్‌లో పాటు తెలంగాణలోనూ దూదేకుల కులస్థులున్నారు. ఏపీలో రాయలసీమ ప్రాంతంలో దూదేకుల కులస్థులు ఎక్కువ సంఖ్యలో ఉంటారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కనిపిస్తారు. దూదేకులను నూర్ బాషాలని కూడా పిలుస్తారు, కూటమి ప్రభుత్వానికి సాంప్రదాయబద్ధమైన ఓటు బ్యాంకు గా నూర్ భాషా/ దూదేకుల ముస్లిం కులస్తులకు నామినేటెడ్ పదవులలో తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. ముస్లిం మైనారిటీలలో ఒక బలమైన వర్గముగా ఉన్న నూర్ బాషా /దూదేకుల ముస్లింలకు ఇవ్వకుండా తెలుగుదేశం ప్రభుత్వం నామినేటెడ్ పదవులను ముస్లింలలోని ఒకే వర్గానికి కేటాయించి కనీసం ఒక్క పదవి కూడా నూర్ భాషాలకు కేటాయించకుండా అన్యాయం చేసింది. ఎలా ఉందంటే అయినవాళ్లకు ఆకుల్లోనూ కానీ వాళ్లకు కంచాల్లోనూ వడ్డించినట్లుంది జరుగుతున్న తీరు. నాలుగు ఎమ్మెల్యే సీట్లు, ఒక మంత్రి పదవి, ఒక ప్రభుత్వ సలహాదారు, వక్ఫ్ బోర్డ్ రాష్ట్ర చైర్మన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, హజ్ కమిటీ చైర్మన్ మరికొన్ని కార్పొరేషన్ ల మొత్తం డైరెక్టర్లు బీసీ ఈ లో ఉన్న ఒకే వర్గం ముస్లింలకు ఇచ్చి నూర్ భాషా ముస్లింలకు ఒక్క నామినేటెడ్ పదవి కూడా ఇవ్వకుండా తీవ్రమైన అన్యాయం జరిగింది. తెలుగుదేశం పార్టీ లో ఉన్న కొంతమంది ముస్లిం మైనార్టీ నాయకులు ఇచ్చే తప్పుడు సమాచారం వల్ల నూర్ భాషా ముస్లిం లకు అన్యాయం జరుగుతూ ఉంది. చంద్రబాబు నాయుడు గారు, లోకేష్ బాబు గారు దీనిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి టిడిపి ఓటు బ్యాంకు గా ఉన్న నూర్ భాషా దూదేకుల ముస్లింలను కాపాడుకోవలసిందిగా కోరుతున్నాము. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లు వల్ల బీసీఈ లో ఉన్న ముస్లింలు అందరూ టిడిపికి దూరమవుతున్నారు. ఆ బిల్లు ప్రభావం పెద్దగా లేని కులం నూర్ భాషా దూదేకుల ముస్లిం కులం. కావున అధిష్టానం నూర్ భాషా కులానికి అధికంగా నామినేటెడ్ పదవులు ఇచ్చి టిడిపి ఓట్ బ్యాంకుగా ఉన్న నూర్ భాషా ముస్లింలను ప్రోత్సహించి వారి ఓట్ బ్యాంకును కాపాడుకోవాల్సిందిగా కోరుకుంటున్నాము. ముస్లిం మైనార్టీలకు కేటాయించే కార్పొరేషన్లలో మూడు కార్పొరేషన్లను నూర్ బాషా ముస్లిం లకు ఇవ్వాలని కోరుతున్నాము. మిగిలిన మైనార్టీ కార్పొరేషన్లలో కనీసం 30 శాతం మందిని డైరెక్టర్లుగా నియమించాలని విన్నవించుకుంటున్నాము. తెలుగుదేశం పార్టీ హార్డ్ కోర్ అభిమానులుగా మేము చెప్పే ఈ విషయాలను గమనించాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నాము.



## మార్కాపురంలో చింతగుంట్ల వద్ద పోలీస్ వాహనం, ఐచర్ బండికి ఢీ అపాయం తప్పి ఊపిరి పీల్చుకున్న ప్రజలు




**మార్కాపురం ఆర్సి ఇంచార్జి పెన్ పవర్ ఏప్రిల్ 16**
మార్కాపురం మండలం చింతగుంట్ల వద్ద ప్రమాదం తృటిలో తప్పింది. మార్కాపురం నుంచి కంభం వెళ్తున్న పోలీస్ వాహనాన్ని, ఎదురుగా కంభం నుంచి వస్తున్న ఐచర్ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు వాహనాలూ కొంత మేరకు దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమయంలో రోడ్డుపై ప్రయాణిస్తున్నవారు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. కానీ ఆ తర్వాత ఎవరికీ ఏమీ కాకపోవటంతో స్థానికులు ఊరట చెందారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



## వరి పంటలో ప్రత్యేక కాలువ ద్వారా నీటిని బయటకు పంపాలి

**మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 16**
మంగళవారం సాయంత్రం కురుస్తున్నటువంటి అకాల వర్షానికి వరి పంటలో నీళ్లు నిలబడినట్లయితే వరి పంటను కాపాడటానికి పొలంలో నీరు నిలిచిపోకుండా ప్రత్యేక కాలువల ద్వారా బయటికి పంపవలెనని మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ తెలిపారు. చెన్నపునాయునిపల్లి,రేగులచెలక మరియు దర్శిగుంటపేట గ్రామాలలో వరి, నువ్వులు పంటలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం వరి పంట కోత మరియు నూర్పిడి దశలో ఉందని అకాల వర్షానికి నూర్చిన ధాన్యం తడిచినట్లైతే ఒక క్వింటా ధాన్యానికి ఒక కిలో ఉప్పు మరియు నాలుగు కిలోల వరి ఊక కలిపి ఆరబెట్టినట్లయితే గింజలు మొలకెత్తవని తెలిపారు. వరి పనలు తడిసినప్పుడు గింజలు మొలకెత్తే అవకాశం ఉంది కావున 5% ఉప్పు ద్రావణం అనగా 50 గ్రాముల కల్లు ఉప్పు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లయితే మొలకలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీనివాసులు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. వెంకటేశ్వర్లు,వి. చిరంజీవి, పి. వి. అనూష మరియు ఆయా గ్రామాలోని రైతుల పొలాలను సందర్శించారు.

## కొత్తపేట(ఏఏపీ) పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం.

**పలువురికి సన్మానం నిర్వహణ.**






**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 17:**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్తపేట(ఏఏపీ) నందు పాఠశాల వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనగామ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తొలుత సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్ పర్సన్ తాటిపర్తి బాలకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు మరియు విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. తదనంతరం పాఠశాల విద్యాకమిటీ మాజీ చైర్ పర్సన్ తాడిపత్రి ప్రభుదాసును, ఉన్న వెంకటస్వామి, తాటిపర్తి మాధవ, ప్రస్తుత పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ తాటిపర్తి బాలకృష్ణలను మరియు కుకింగ్ ఏజెంట్ తాటిపర్తి అరుణమ్మ , స్కావెంజర్ పొన్నూరి సుశీలమ్మ లను శాలువాతో ఘనంగా సత్కరించగా, అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పిగిలి మనోహరం ను వారందరూ కలసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందితో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేసుల ఛేదనలో పోలీసులతో ధీటుగా జాగిలాలు - జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్



## జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్‌ను పరిశీలించిన ఎస్పీ



**క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఏప్రిల్ 16**

నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం పోలీసు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గల డాగ్ స్క్వాడ్ యూనిట్ ను జిల్లా ఎస్పీ సందర్శించి, డాగ్ స్క్వాడ్ యూనిట్ పరిసరాలను, అక్కడ ఉన్న వివిధ జాగిలాలను, వాటి గదులను, అందించే ఆహారాన్ని, వాటికి ఉపయోగించే వివిధ రకాల పరికరాలను పరిశీలించారు. జాగిలాలకు సంబంధించిన పలు విషయాలు గురించి డాగ్ హ్యాండ్లర్స్ ఎస్పీ కి వివరించారు. జాగిలాల ఆరోగ్య పరిస్థితిని, వాటికి అందించే ఆహార గురించి అడిగి తెలుసుకుని వాటి యొక్క శ్రద్ధ, ప్రతిస్పందనను పరిశీలించారు. ప్రేలుడు పదార్థాలను పసిగట్టే నాలుగు జాగిలాలు, క్రైమ్ ట్రాకర్స్ రెండు జాగిలాలు యొక్క పనితీరును ఎస్పీ గారు స్వయంగా పరిశీలించారు. వేసవి కాలం దృష్ట్యా డాగ్ స్క్వాడ్‌లోని జాగిలాలకు వాతావరణం అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సిబ్బందికి సూచించారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా జాగిలాలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఐదు కొత్త కూలర్లను అందజేశారు. మెరుగైన నేరవిచారణకు దోహదపడే విధంగా జాగిలాలకు శిక్షణ ఇవ్వాలని, కొత్త మెళుకువలను నేర్పించాలని, సమయానికి ఫీడింగ్ అందించాలని, వాటి ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాగ్ స్క్వాడ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో డాగ్ స్క్వాడ్ ఒక ముఖ్యమైన విభాగమని, నేరాల దర్యాప్తులో శాంతిభద్రతల పరిరక్షణలో శిక్షణ పొందిన జాగిలాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. దొంగతనాలు, పేలుడు పదార్థాల గుర్తింపు, ప్రమాదకర ప్రాంతాలకు చేరుకోవడం, వీఐపీ ల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ జాగిలాలు అత్యంత ముఖ్యమన్నారు. నేరాలు జరిగినప్పుడు ఘటనా స్థలంలో పోలీసు జాగిలాలు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి నిందితులను వాసన ద్వారా పసిగడతాయని, ముఖ్యంగా స్నిఫర్ డాగ్ (వాసన చూసి పసిగట్టడం) తనిఖీ సమయంలో పేలుడు పదార్థాలు, భద్రతా తనిఖీల అంశాలను కనుగొనడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నేర పరిశోధనలో నేరస్తులను అదుపులోకి తీసుకోవడంలో పోలీస్ జాగిలాల పనితీరు అమోఘమైనదని, అలాంటి పోలీస్ జాగిలాలకు నిరంతరం శిక్షణ అందిస్తూ, ఉత్సాహవంతమైన విధి నిర్వహణకు సిద్ధంగా ఉంచాలని డాగ్ స్క్వాడ్ హ్యాండ్లర్స్ ను ఆదేశించారు. ఎస్పీ సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ వెంట ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ప్రతికూలీకి ఉపాధి పనులు కల్పించాలి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 16**

మండల పరిధిలోని ప్రతి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో పనిచేసే ప్రతికూలీకీ ఉపాధి పనులు కల్పించాలని ఆ పథకం ఈసి సాయిరాం తెలిపారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో బుధవారం ఉపాధి సిబ్బందితో ఆయన రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతల ప్రకారం పనులు చేయించాలన్నారు. పనికి వచ్చేటటువంటి కూలీలకు రోజుకు 300 రూపాయలు వేతనం వచ్చే విధంగా పనిచేయించాలని సూచించారు మండలంలో మంజూరైన పశువుల తొట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహ నిర్మాణం

### మరోచోటికి మార్చాలి

### అధికారులకు వినతి పత్రం అందచేసిన ప్రెస్ క్లబ్ అసోషియేషన్



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ ఏప్రియల్ 16**

పట్టణలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్మాణం చేపట్టాలనుకుంటున్న, బాలికల వసతిగృహ నిర్మా ణా ప్రతిపాదనను విర మించుకోవాలని ప్రెస్ క్లబ్ అసోసియేషన్ మండల అధికారులకు వినతిపత్రం అందజేశారు. పట్టణం లోని మండల విద్యా శాఖధికారి పి, ఆంజనేయులు, ఎం పి డి ఓ శ్రీనివాసరావు, ప్రభుత్వ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు రమాదేవి కు, ఉపతహసీల్దార్ శేఖర్ లను కలిసి విన్నవించారు.విద్యార్థులకు, క్రీడా కారులకు, ఈ పాఠశాల లోని మైదానమే ఎంతో దోహద పడుతుందని, బాలికల వసతి గృహం నిర్మిస్తే ఇబ్బంది ఏ ర్పడుతుందని వివరించారు.ఇప్పటికే హైస్కూల్ కు సంబందించిన క్రీడా మైదానం ఆక్రమాణలకు గురైందని, పట్టణంలోని అందరికి అన్నిరకాలుగా సౌకర్యంగా ఉన్న మైదానంలో బాలికల వసతి గృహం నిర్మిస్తే బాలికలకు కూడా ఇబ్బంది వాతావరణం నెలకుంటుందని, భవిష్యత్తును దృష్టిలో వుంచు కుని క్రీడా మైదానం కాపాడాలని కోరారు.బాలికలకు వసతి గృహం నిర్మించే ఉద్దేశం అభివృద్ధికి దోహద పడుతుందని, తాము స్వాగతిస్తూన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి షేక్ రియాజ్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ షాబీర్ హుస్సేన్, షేక్ షరీఫ్, కోశాధికారి పొట్టి రవి కుమార్, సి హెచ్ శేఖర్, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా పందిటి హరీష్



**పామూరు, పెన్ పవర్ ఏప్రిల్ 16**

ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా పామూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకుడు పందిటి హరీష్ ను నియమించినట్లు

ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువకులు, ఉత్సాహవంతుడైన పందిటి0హరీష్ ను ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగిందని అన్నారు. యువకులు ఆర్యవైశ్య సంఘాల్లోకి రావడం ఆర్యవైశ్య సమాజానికి మంచి జరుగుతుందని అన్నారు. తనను ఉపాధ్యక్షుడుగా నియమించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట హనుమంతరావుకు, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లుకు, ఆర్యవైశ్య జిల్లా సంఘానికి, పామూరు మండల ఆర్యవైశ్యులకు పందిటి హరీష్ ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్యులకు సేవలందించడంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పందిటి హరీష్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఆర్యవైశ్యులు పందిటి హరీష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనువాసులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మువ్వల శ్రీనివాసులు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు తదితరులు వున్నారు.

# రాజకీయ దురుద్దేశంతోనే రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆరోపణ






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 16**

నేషనల్ హెరాల్డ్ కేసును రాజకీయం చేసి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై అసత్య ఆరోపణలతో చార్జ్‌షీట్ దాఖలు చేయడం కేంద్ర ప్రభుత్వ అహంకారానికి, రాజకీయ దురుద్దేశానికి నిదర్శనమని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆరోపించారు. ఒంగోలు నగరంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను ఖండిస్తూ, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు పార్టీ పతాకాలు, ప్లే కార్డులు, నల్ల జండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ, ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో పాత్ర పోషించిన నేషనల్ హెరాల్డ్ పత్రికను తిరిగి నిలబెట్టేందుకు, అప్పులో ఉన్న అసోసియేటెడ్ జర్నల్స్ లి. కు 2002 నుండి 2011 మధ్య కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రూ.90 కోట్ల సహాయాన్ని నేడు బలహీనమైన ఆరోపణలుగా చూపడమేంటని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఒక్క రూపాయి లాభం పొందలేదని, ఇది ముమ్మాటికీ ఒక రాజకీయ ప్రతీకారం మాత్రమే అని సైదా స్పష్టం పేర్కొన్నారు. ఈ దేశంలో స్వాతంత్ర్యం కోసం పోరాడినవాళ్ల వారసులు సోనియా, రాహుల్ గాంధీలను బెదిరించాలనే ప్రయత్నం చేస్తే ఈ దేశ ప్రజలు మిమ్మల్ని ఈ దేశానికి సాగనంపుతారని, బ్రిటిష్ వాళ్ళనే కాంగ్రెస్ పార్టీ ఈ దేశం నుంచి తరిమేసిందని, బిజెపి ఒక లెక్క అని సైదా అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు టీ. నాగలక్ష్మి, కేకేసీ రాష్ట్ర చైర్మన్, దర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ కైపు వెంకట కృష్ణ రెడ్డి, ఒంగోలు నియోజకవర్గ కోఆర్డినేటర్ బిఆర్ గౌస్, కొండేపి కోఆర్డినేటర్ శ్రీపతి సతీష్, సంతనూతలపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ మన్నం ప్రసన్న రాజు, జిల్లా బీసీ సెల్ చైర్మన్ నట్టే సుబ్బారావు, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ సుదర్శి రవి, సోషల్ మీడియా అధ్యక్షుడు తాడేపల్లి సుధీర్ వర్మ, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రసూల్, బొడ్డు సతీష్, కాకర్ల వేణు, గోరంట్ల కోటేశ్వరరావు, కొణిజేటి గురుబాబు, రమేష్, సతీష్, తదితరులుఎత్తున ఈ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం

### - ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే ఏలూరి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 16**

ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యతనిస్తున్నట్లు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి నేరుగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖ అధికారులు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయా స్థాయిలో లేకుంటే ఉన్నతాధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలకు మెరుగైన పాలన అందించాలన్నారు. ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించి సరైన సమయంలో పూర్తి చేయాలన్నారు. ఇంటింటికి త్రాగునీరు అందించేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఆదేశించారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ అభివృద్ధి పనులు చేపడుతామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

## పొదిలిలో ఘనంగా కందుకూరి వీరేశలింగం జయంతి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 16**

పొదిలిలో కందుకూరి వీరేశలింగం జయంతి వేడుకలు బుధవారం నాడు ఘనంగా జరిగాయి పట్టణంలోని బెల్లంకొండ నగర్ లో గల మండల బిజెపి కార్యాలయంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యాలయంలోని కందుకూరి వీరేశలింగం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ వీరేశలింగం చేసిన సంస్కరణ ల గురించి వివరించారు అటువంటి మహనీయుని ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని విజయలక్ష్మి సూచించారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష, షేక్ రఫీ, ఎస్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పార్కింగ్ స్థలంగా మారిన తహాశీల్దార్ కార్యాలయం

### ఎక్కడ ఏ వాహనం నిలిపిన ఆడిగేనాథుడే లేరు.

### అత్యవసరంగా అగ్నిమాపక వాహనం బయటకు వెళ్లాలన్నా ఆవాహన సిబ్బందే టు వీలర్లు ను అడ్డు తొలగించు కొని వెళ్లాల్సిన దుస్థితి

### తహశీల్దార్ వెళ్లాలన్నా ఇదే పరిస్థితి

### కార్యాలయం లోని సిమెంట్ రోడ్డుపైనే టు వీలర్లు పార్కింగ్.

### ఇక అనధికార కార్ల నిరంతర పార్కింగ్



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 16**

గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయం లో విచ్చల విడిగా ఎక్కడ పడితే అక్కడ టు వీలర్లు పార్కింగ్ చేస్తుండటం తో అగ్నిమాపక వాహనం అత్యవసర సమయాల్లో ప్రమాదాల నివారణకు వెళ్లాలంటే గగనంగా మారుతుంది. ప్రమాదల నివారణకు అగ్నిమాపక వాహనం వెళ్లాలంటే ఆమార్గంలో అక్రమంగా పార్కింగ్ చేసిన టు వీలర్లను అగ్నిమాపక సిబ్బందే అడ్డు తొలగించుకొని వెళ్లవల్సిన దుస్థితి నిత్యం ఏర్పడుతుంది . ఈదుస్థితిని నివారించేందుకు ఎవరు నడుం బిగించటం లేదు. గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అగ్నిమాపక యంత్రం కార్యాలయం , ఎన్ జి ఓ, భవనం, విశ్రాంతి ఉద్యోగుల భవనం వి ఆర్ ఓ ల భవనం తదితర కార్యాలయాలు ఇక్కడే ఉన్నాయి. వీరందరూ టు వీలర్ల పై వచ్చి ఇక్కడే పార్కింగ్ చేస్తుంటారు, కాకుండా కొందరు ప్రైవేట్ వ్యక్తులు కూడా షికారు కు వచ్చి తమ వాహనాలను ఇక్కడే పార్కింగ్ చేసి బయట తమ పనులు ముగించుకుని వాహనాలను తీసుకెళ్తుంటారు. ఇక తహశీల్దార్ కార్యాలయం లో పనులమీద వచ్చేవారివి సరేసరి. ఇట్లాగా టు వీలర్స్ ను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేసి వెళ్తుంటారు. అసలే వేసవి కాలం అడపాదడపా అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయి , అగ్నిమాపక వాహనం నివారణకు వెళ్ళక తప్పదు , వెళ్లే ప్రతిసారి అగ్నిమాపక సిబ్బందే పార్కింగ్ లో తమకు అడ్డువచ్చిన వాహనాల ను అడ్డుతొలగించుక ని వెళ్తున్నారు. ఈలోగా ప్రమాదస్థలంలో బూడిదే మిగులుతుంది. ఇక తహశీల్దార్ కార్యాలయం లోనికి తన కారులో వెళ్లాలన్నా , బయటకు రావాల్సిన ఇదేదుస్థితి ఎదురౌతోంది. అయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు . ఇదే ప్రాంగణంలో సబ్ ట్రెజరీ కార్యాలయం కూడా ఉంది , ఇక ఆ కార్యాలయం లోకి పనులపై వెళ్ళేవారికి తావే లేకుండా టు వీలర్లు పార్కింగ్ చేస్తారు . కాకుండా కొందరు ప్రయివేట్ వ్యక్తులు తమ కార్లను డే అండ్ నైట్ ఇక్కడే పార్కింగ్ చేసి వెళ్తుంటారు. తమకు అవసరమైనప్పుడు మాత్రమే కార్లను తీసుకెళ్లి అవసరం లేకుంటే కార్యాలయంలోనే పార్కింగ్ చేస్తారు , ఆడిగేనాథుడే లేరు. ఇది ఇలా ఉండగా మరో వింత ఏమంటే గిద్దలూరు-నంద్యాల జాతీయ రహదారిపై తహశీల్దార్ కార్యాలయం ప్రహరీ ముందు నగర పంచాయతీ టాయి లెట్స్ లేకపోవటంతో ప్రతిఒక్కరు తహశీల్దార్ కార్యాలయంలోకి స్త్రీ, పురుషులు సైతం వెళ్లి వారి అవసరాలు తీర్చుకొని వెళ్తుంటారు. దీంతో కార్యాలయం టాయిలెట్స్ సెంటరుగా మారిందని చెప్పాలి . ఇక్కడే అన్నా క్యాంటీన్ ఉండటం దాని వెను కానీ తహశీల్దార్ కార్యాలయంలో టాయిలెట్స్ గా వినియోగించటం మూలంగా దుర్వాసన లు వెదజల్లు తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారని ఆశిద్దాం.

## ఆరో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఏప్రిల్ 16**

రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ నందు జరుగుతున్న ఆరో తరగతి ప్రవేశ పరీక్షల్లో భాగంగా కనిగిరి మోడల్ స్కూల్ లో బుధవారం మోడల్ పరీక్షకు 132 మంది విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోగా 88 విద్యార్థులు పరీక్ష రాసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ తులసి పద్మావతి తెలిపారు.

## గిద్దలూరు పట్టణము, చుట్టుపక్కల గ్రామాలప్రజలకు గిద్దలూరు అర్బన్ సీఐ, రూరల్ సీఐ ల విజ్ఞప్తి





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 16**

ఈ మధ్యకాలంలో ఒక గ్యాంగ్ కారులో వచ్చి ఊరి చివర తాళాలు వేసి ఉన్న ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో బంగారు , విలువైన వస్తువులను దొంగతనం చేసుకొని వెళుతున్నారని సమాచారం ఉన్నందున, ఎవరైనా ఏదైనా అత్యవసర పనుల నిమిత్తం ఇళ్లకు తాళాలు వేసి వేరే ఊర్లకు వెళ్లేవారు,గిద్దలూరు పోలీసు వారికి సమాచారం ఇచ్చినచో అట్టి ఇళ్లపై నిగా ఉంచి వీలైతే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం కెమెరాను అమర్చడం జరుగుతుందని సకాలంలో పోలీసులకు తెలియజేసి ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ మీ వస్తువులకు భద్రత కల్పించుకోగలరని గిద్దలూరు అర్బన్ సీఐ కె సురేష్ రూరల్ సీఐ రామకోటయ్య లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి. చేశారు. పైన తెలిపిన విధంగా ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా మీ ఏరియాలలో సంచరిస్తూ ఉన్నట్లయితే వెంటనే గిద్దలూరు పోలీస్ కు సమాచారం ఇవ్వాల్సిందిగా వారు కోరారు.

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకటరావు**



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 16**

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కే వెంకటరావు ఆదేశించారు బుధవారం నాడు ఆయన దర్శి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ను అకస్మిక తనిఖీ జరిపారు ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ వెంకటరావు బస్టాండు ప్రాంతాన్ని, పరిశీలించారు అలాగే అక్కడ ఉన్న రిజర్వేషన్ కౌంటర్ ను పరిశీలించిన ఆర్.ఎం వెంకటరావు అవసరమైన సలహాలు సూచనలు అందించారు బస్టాండ్ ప్రాంతాన్ని , మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆయన సూచించారు అలాగే ప్రయాణికులకు త్రాగునీటి సౌకర్యం కూడా కల్పించాల్సిందిగా ఆయన నిర్వాహకులను ఆదేశించారు రవాణా పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణికుల పట్ల అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా రీజనల్ మేనేజర్ వెంకటరావు అధికారులను ఆదేశించారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడి రుణాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

**ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య**

**చంద్రశేఖరపురం,పెన్ పవర్, ఏప్రిల్ 16**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు పొందుటకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు ఈనెల 14వ తేదీ నుంచి మే నెల 13వ తేదీ వరకు నెలరోజులపాటు అర్హులైన లబ్ధిదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన నిరుద్యోగులకు ఆర్థిక సాధికారతను పెంచి స్వయం ఉపాధి ని ప్రోత్సాహించడానికి ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 సంవత్సరమునకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. లబ్ధిదారుని వయస్సు 21 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని తెలిపారు. ఆన్లైన్ పోస్టల్ లో దరఖాస్తు చేసుకొనుటకు ఆధార్ కార్డ్, కులము సర్టిఫికెట్, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, వైట్ రేషన్ కార్డ్, పాస్ పోటో సైజు ఫోటోలు, పోన్ నెంబరును ఆన్లైన్ సెంటర్ కు వెళ్లి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# పోలీస్ సంక్షేమ విభాగాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ - సిబ్బందికి పలు సూచనలు









**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 16**

పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పలు విభాగాలను బుధవారం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్నటువంటి పోలీసు క్యాంటీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని క్యాంటీన్ లో ఎలాంటి టిఫిన్, టీ, కూల్ డ్రింక్స్ తినుబండారాలు, స్నాక్స్ విక్రయిస్తున్నారు, తదితర అన్ని విషయాలపై ఆరా తీశారు. క్యాంటీన్ లో నాణ్యమైన టిఫిన్, తినుబండారాలు అందించాలని, పలు రకాల ఐటమ్స్ ఉండేలా చూసుకోవాలని, క్యాంటిన్ లో వస్తువులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లోపలి వాతావరణం ఆహ్లాదకరంగా ఉంచుకోవాలని, ఎవరికి అసౌకర్యం కల్పించకుండా అందరితో మర్యాదగా మాట్లాడాలని, క్యాంటీన్ నిర్ణీత సమయాలల్లో ఓపెన్ చేస్తూ సక్రమంగా నడపాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ జిమ్ ను సందర్శించి వివిధ రకాల వ్యాయామ పరికరాలను పరిశీలించి, వాటి పనితీరు, నిర్వహణ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జిమ్‌ను మరింత మెరుగుపరచడానికి, అవసరమైన కొత్త పరికరాలను సమకూర్చడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే, బ్యారక్‌లలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

# సమాజంలోని అంధకారంతో పోరాడిన తెలుగు వెలుగు "కందుకూరి"

**కట్టుబాట్లను పటాపంచలు చేస్తూ, మూఢవిశ్వాసాలను చీల్చుకుంటూ ఎగిసిపడిన అగ్ని సిఖే.." వీరేశ లింగం"**

**తొలి ఆధునిక వైజ్ఞానిక రచయిత , దార్శనికుడు, తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు,**

**బహుముఖ ప్రజ్ఞాశాలి, సాహిత్య వెలుగులు చిమ్మిన సూర్యుడు..."కందుకూరి"**

**జన విజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి.**





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 16**

ప్రముఖ రచయిత చిలకమర్తి లక్ష్మీ నరసింహం వీరేశలింగం గురించి ఇలా అన్నారు : ఇది వీరేశలింగం సమాధిపై ఈనాటికీ కనిపిస్తుంది. " తన దేహము తన గేహము తన కాలము తన ధనంబు తన విద్య జగ జ్జనులకే వినియోగించిన ఘనుడీ వీరేశలింగకవి జనులార!" కందుకూరి వీరేశలింగం పంతులుని 'తెలుగులో సాంస్కృతికపునరుజ్జీవనోద్యమ పితామహుడు'. అని అంటారని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి. స్వరూపరెడ్డి పేర్కొన్నారు . జన విజ్ఞాన వేదిక లో బుధవారం జరిగిన వీరేశలింగం జయంతి వేడుక కార్యక్రమంలో స్వరూపరెడ్డి పాల్గొని ప్రసంగించారు. వీరేశలింగం 1848 ఏప్రిల్ 16న ఆంధ్ర ప్రదేశ్ లోని రాజమండ్రిలోజన్మించారు.ఆయన స్థానిక పాఠశాలల్లో చదువుకున్నారు , అక్కడ అతని విద్యా నైపుణ్యం, మంచి స్వభావం అతనికి ప్రశంసలు పొందాయన్నారు. 1869లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన వీరేశలింగం ఒక గ్రామంలో పాఠశాల ఉపాధ్యాయునిగా పని చేయడం ప్రారంభించారని. వీరేశలింగం తెలుగు, సంస్కృతం , ఆంగ్లం అనే మూడు భాషలలో పండితుడని. తెలుగు భాషలో తొలి నవల రాశారన్నారు. ఆత్మకథ , వ్యాసాన్ని తెలుగు సాహిత్యంలోకి ప్రవేశపెట్టిన ఘనత కూడా ఆయనదేనన్నారు. ఆధునిక విజ్ఞానంపై తొలి తెలుగు పుస్తకాన్ని కూడా రచించారని. ఇవే కాకుండా తెలుగులో అనేక గేయాలు, నాటకాలు రచించారన్నారు. ప్రముఖ ఆంగ్ల రచనలను తెలుగులోకి అనువదించారని పేర్కొన్నారు. స్త్రీ విముక్తి కోసం ఆయన విస్తృతంగా రాశారని. అతని రచనలు ప్రధానంగా అప్పటి నైతికత, మూఢనమ్మకాలు, ద్వంద్వ ప్రమాణాలు , సమాజంలోని అధోకరణంపై వ్యంగ్యంగా ఉన్నాయని. అతను వితంతు పునర్వివాహాలను సమర్థించారన్నారు బాల్య వివాహాలను అలాగే చాలా పెద్ద పురుషులకు యువతులను వివాహం చేసుకునే పద్ధతిని ఖండించారు ఆయన పదునైన విమర్శ అతనికి చాలా మంది శత్రువులను తెచ్చి పెట్టిందన్నారు.అతను తన "రాడికల్" ఆలోచనలు న్యాయవాదుల కోసం బహిరంగంగా ఎగతాళి చేయబడ్డారన్నారు . బాలికలు మహిళల విద్య కోసం పాఠశాలలను స్థాపించారని. అతను డిసెంబర్ 11 , 1881 న ఆంధ్ర ప్రదేశ్‌లో మొదటి వితంతు పునర్వివాహాన్ని కూడా చేసారన్నారు . ఆనాటి సంప్రదాయవాద సమాజం అతనిని నిందించిందని. సమాజం యొక్క తీవ్ర అవమానం ఉన్నప్పటికీ, అతను తన జీవితకాలంలో సుమారు 40 మంది వితంతువులను వివాహం చేసుకోవడానికి సహాయం చేశారన్నారు .ఆయన వివిధ పత్రికలు, జర్నల్‌లను ప్రచురించారనితెలిపార్ , ఆయన స్త్రీ విద్య కోసం పోరాడారన్నారు . నూరు మాటలు చెప్పేకంటే ఒక మంచిపని చేసి చూపటం అధిక ప్రయెజనం కల్గిస్తుందని. అని అయన పదే పదే బోధించారన్నారు . స్వయంగా ఆచరించారు గూడా. జనుల్లో విద్య వ్యాపించాలని, ప్రజలు తమ హక్కులను గూర్చి తాము తెలిసికోవాలని, స్వేచ్ఛగా బ్రతకాలని ప్రబోధించారన్నారు . అయన తాను మరణించేవరకు క్షణంగూడా కలం వృధాచేయలేదని. తన జాతి జనులకు మేలు కలిగించే, ఉత్తేజం కల్గించే , పనులను చేస్తూ వచ్చారన్నారు . సమాజంలో మార్పు కోసం కృషిచేసిన తొలినాటి మార్గదర్శకులలో వీరేశలింగం అగ్రగణ్యులనిపేర్కొన్నారు . వీరేశలింగం కూడా అందరూ సంస్కర్తల వలెనె అపార్థాలకు, అవహేళనలు గురయ్యారన్నారు.ఆయన వానిని అన్నిటిని ధైర్యంగా ఎదిరించి నిల్చిన మహోన్నత వ్యక్తి వీరేశలింగం పంతులుగారన్నారు. ఆయన 'రావ్ బహదూర్', 'గద్య తిక్కన' అనే బిరుదులూ పొందారని.ఆయన జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు నాటక దినోత్సవంగా ప్రకటించి అవార్డ్స్ ను అందజేస్తుందన్నారు.

# మార్కెట్ బరిలో కాకర్ల..!

**అర్హత గల నాయకుడికి వై. పాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి దక్కనుందా????**

**మార్కెట్ కమిటీ దళారుల పాలు కానుందా?**

**వై.పాలెం నియోజకవర్గ ప్రజలు ఎదురుచూపు**



**పుల్లల చెరువు పెన్ పవర్ ఏప్రిల్ 16**

గత 40 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీలో అహర్నిశలు పనిచేసి పార్టీ కోసం కష్టపడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని పార్టీని కష్టకాలంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు అండగా ఉండి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరీక్షన్ బాబుకు ఎర్రగొండపాలెం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినప్పటి నుండి ముందుండి మండల కమిటీలు, గ్రామ కమిటీలు వేయించిన వ్యక్తి. పార్టీలో గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి పదవులు, రాష్ట్రస్థాయి పదవులలో ఉన్న పుల్లలచెరువు మండలం పిడిటివారిపల్లె గ్రామానికి చెందిన కాకర్ల కోటయ్య గారికి ( రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి.) ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇస్తేనే పార్టీలో కష్టపడ్డ నాయకులకు న్యాయం జరుగుతుందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. అలా కాకుండా అర్హత లేని నాయకులకు ఇస్తే ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ భూస్థాపితం అవుతుందని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. నిజమైన అర్హత గల ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కాకర్ల కోటయ్య గారికి ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చి న్యాయం చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

## గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 16**

చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర మరియు ప్రజాస్వామ్య పరిరక్షణలో భారత రాజ్యాంగం ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలు మరియు అంబేద్కర్ ఫోటో డ్రాయింగ్ పోటీలు వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత చదువుల పోటీ ప్రపంచంలో విద్యార్థులకు దేశభక్తి సమాజం పట్ల బాధ్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి విద్యార్థులకు తెలియజేశారు విద్యార్థులకు ఉపయోగకరమైన కార్యక్రమాలు చేపట్టిన గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ ప్రసాద్, ఉపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్, అహ్మద్, జూపల్లి ఆనంద్ బాబు (చిన్ని) విద్యా కమిటీ చైర్మన్ చందలూరి బాల కాశయ్య, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ భాషా, మాజీ విద్యా కమిటీ చైర్మన్ డోలా తిరుపతయ్య, షేక్ అహ్మద్, ఎలికా నాగేశ్వరరావు, రావుల సూరి, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజూ అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన అగ్నిప్రమాదాల వారోత్సవాలు





రెండవ రోజూ అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన అగ్నిప్రమాదాల వారోత్సవాలు- 2025 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఒంగోలు నగరం సమతనగర్- 3 వ అడ్డ రోడ్ లో గల నివాస గృహముల సముదాయంలోని ప్రజలకు జిల్లా విపత్తు స్పందన.. అగ్నిమాపక అధికారి కె.శ్రీకాంత్ రెడ్డి అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. నివాసగృహాలలో జరుగు వంటగ్యాస్ ఫైర్స్, ఆయిల్ ఫైర్స్, ఎలక్ట్రికల్ ఫైర్స్ (ఏ.సి., రెఫ్రిజిరేటర్ %ఇ% స్విచ్ బోర్డ్స్) అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ విధముగా నివారించాలో మాక్ డ్రిల్ ద్వార అవగాహన కల్పించారు. అక్కడికి వచ్చిన ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి. శ్రీనివాసుల రెడ్డి, ఒంగోలు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు లేని జిల్లాగా ప్రకాశం జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా


























**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఏప్రిల్ 16**

బాల్య వివాహాలు లేని జిల్లాగా ప్రకాశం జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాలు సందర్భంగా బుదవారం కనిగిరి ఎంపిడిఓ కార్యాలయంలో గర్భవతులకు నిర్వహించిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 22 వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహిస్తున్న 7వ పౌష్టికాహార పక్షోత్సవాల్లో (పోషణ్ పఖ్వాడా) బాగంగా "మాతా శిశు సుఖీభవ" సామూహిక శ్రీమంతం వేడుకలు నిర్వహించడం, తల్లిపాలు పై అవగాహన మరియు కౌన్సెలింగ్ ఇవ్వడం, సెక్రటేరియట్ స్థాయిలో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మొదటి 1000 రోజుల (గర్భస్త దశ నుండి 2 సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించుట, గర్భిణీ తల్లికి హిమోగ్లోబిస్ స్థాయిని మెరుగుపరచడం, గర్భిణీ తల్లి ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడానికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడం, తల్లి మరియు బిడ్డను కాపాడటానికి కుటుంబం మరియు సమాజం నుండి మద్దతును నిర్ధారించడం, మెరుగైన పోషకాహారం మరియు సకాలంలో టీకాలు వేయడం, తల్లి మరియు శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, శిశువు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహార పద్ధతులపై తల్లి మరియు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మన్నారు. రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లాలో బాల్య వివాహాలు అధికంగా జరుగుచున్నవని, జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టుటకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మెరుగైన వైద్య సేవలు అందించేలా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. నేడు ప్రవేటు వైద్యశాలల్లో కంటే ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుచున్నదని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మన బిడ్డల భవిష్యత్ బాగుండాలని బంగారు బాల్యం పేరుతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ గర్భవతులు, బాలింతలు ఆరోగ్యమైన జీవనం సాగించాలన్నారు. ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ, ఆడబిడ్డలకు గర్భం దాల్చిన సమయం నుండి ప్రసవం అయ్యేంత వరకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునేలా ఆనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్నదన్నారు. బిడ్డ పుట్టిన మొదటి రోజు నుండి మంచి పౌష్టకాహారం తీసుకుంటూ, వైద్యుల సలహాలు సూచనలు తప్పక పాటిస్తూ ఆరోగ్యమైన బిడ్డలను సమాజానికి అందించాల్సిన భాధ్యత ప్రతి తల్లి పై ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా స్థానిక శాసన సభ్యులు ఉగ్ర గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. తొలుత అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, ఎంపిపి ప్రకాశం, ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పొడపాటి వెంకటకృష్ణ కుటుంబానికి ఆర్థిక చేయూత



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 16**

ఒంగోలు మండలం గుడిమెళ్ళపాడు గ్రామానికి చెందిన పొడపాటి వెంకటకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వెంకటకృష్ణ మృతితో ఆ కుటుంబం అనాధగా మారింది. వారికి ఇద్దరు చిన్నపిల్లలు. భర్త మృతితో మానసికంగా ఆర్థికంగా కృంగిపోతున్న వెంకటకృష్ణ భార్యను వారి పిల్లల్ని చూసిన ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం అండగా నిలబడింది. కనీసం ఇల్లు కూడా లేని వారి ఆర్థిక స్థితిపై మానవతా దృక్పథంతో స్పందించింది. వారికి కమ్మవారి సేవా సంఘం తరపున తక్షణ సాయం కింద 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఏ ఆధారం లేని పొడపాటి వెంకటకృష్ణ కుటుంబానికి కమ్మవారి సేవాసంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చామని చెప్పారు. దీనితోపాటు చిన్న పిల్లల విద్యకు పూర్తి బాధ్యత వహిస్తామని పేర్కొన్నారు. నిలువ నీడ కూడా లేని వారి కుటుంబానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు తో మాట్లాడి గృహ నిర్మాణానికి సహకరిస్తామని పేర్కొన్నారు. నిరుపేదలైన ఎంతోమంది అభాగ్యులకు అన్నార్తులకు కమ్మవారి సేవా సంఘం అండగా నిలుస్తుందని, ఇప్పటికీ ఎంతోమందికి ఆర్థికంగా సహాయం చేసి వారిని ఆదుకోవటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి సేవా సంఘం కార్యదర్శి ఆలా హనుమంతరావు, డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని తానై నూతన వధూవరులకు వివాహం జరిపించిన బోనేని వెంకటేశ్వర్లు యాదవ్

**ముత్తరాసుపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ పేద కార్యకర్త కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందజేయడమే కాక దగ్గర ఉండి వివాహం జరిపించిన బోనేని.**

**ధన్యవాదాలు తెలిపిన నూతన వధూవరులు, ఇరు కుటుంబాల సభ్యులు.**



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 16**

తెలుగుదేశం పార్టీ కి చెందిన పేద కార్యకర్త కుమార్తె వివాహానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడమే కాక, వివాహం రోజున అన్నీ తానై దగ్గర ఉండి నూతన వధూవరులకు వివాహం జరిపించిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ను పలువురు అభినందించారు. తాటిచెర్ల పంచాయతీలోని ముత్తరాసుపల్లె గ్రామానికి చెందిన పందిళ్ళ వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీకి చెందిన నిరుపేద కార్యకర్త. ఆయన తన కుమార్తె కువివాహం జరిపించేందుకు ఆర్థిక స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు ,మానసిక ఆవేదన పడుతున్నట్లుగా గుర్తించిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ పందిళ్ళ వెంకటేశ్వర్లుకు మంగళవారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దీనితో వెంకటేశ్వర్లు కూతురు వివాహానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నాడు. అయితే ఇంకా కొంత ఆర్థిక పరిస్థితిని ఎదుర్కోలేక ఇబ్బంది పడుతున్నట్లుగా గుర్తించిన బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ బుధవారం నూతన వధూవరులకు నూతన వస్త్రాలు, ఇతర సామాగ్రి కొనుగోలు చేసి ఇవ్వటమే కాకుండా కళ్యాణ మండపంలో అంతా తానై దగ్గర ఉండి నూతన వధూవరులకు వివాహం జరిపించారు .దీనితో నూతన వధూవరుల తోపాటు వారి తల్లిదండ్రులు ,బంధువులు హస్నాపురం గ్రామ ప్రజలు వెంకటేశ్వర్లు యాదవ్ ను అభినందించారు. వెంకటేశ్వర్లు యాదవ్ ఆదుకోకపోయినట్లయితే తన కూతురు వివాహం నిలిచిపోయేదని పందిళ్ళ వెంకటేశ్వర్లు దంపతులు భావోద్వేగంతో తెలిపారని ఆ గ్రామ ప్రజలు చెప్పారు.

# ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 16**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న డాక్టర్లు మెరుగైన సేవలు అందిస్తూ వాటికి ఐకాన్ గా నిలవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. వైద్యశాఖ పై బుధవారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంతో పోల్చితే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. అయితే దీనిని మరింతగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందని, ప్రైవేటు ఆసుపత్రులతో పోటీపడి పని చేయాలని వైద్యులను ఆదేశించారు. ఈ దిశగా తమ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందితో ప్రతివారం సమీక్షిస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలు, హైరిస్క్ కేసులు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయటం, తద్వారా ఎన్టీఆర్ వైద్య సేవ పథకం నుంచి వచ్చే ఆర్థిక ప్రయోజనాన్ని పొందటం, బరువు తక్కువ పిల్లల జననం, ఇలాంటి పిల్లల ఆరోగ్య పరిస్థితిని బాలింతల ఇళ్లకు వెళ్లి పారామెడికల్ సిబ్బంది నిరంతరం గమనించడం, మాతా - శిశు మరణాలు, వ్యాక్సినేషన్, దోమల వలన కలిగే వ్యాధులు, వేసవి దృష్ట్యా వచ్చే మూడు నెలల పాటు వడగాలుల వలన ప్రాణ నష్టం జరగకుండా చూసేలా కార్యాచరణ





ప్రణాళిక రూపకల్పన తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండి పరిస్థితిని మరింత మెరుగు పర్చుడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. తక్షణమే యాప్ లో నమోదు చేయడంలో కుదరకపోయినా వ్యాక్సి నేషన్ వంటి ఫిజికల్ గా చేయాల్సిన పని తక్షణమే చేయాలని కలెక్టర్ చెప్పారు. గొప్ప సంకల్పంతో ప్రవేశపెట్టిన పథకాలను అదే స్ఫూర్తితో అమలు చేస్తేనే ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ దిశగా మెడికల్ ఆఫీసర్లు దృష్టి సారించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీ.ఎం.హెచ్.వో. వెంకటేశ్వర్లు, డిప్యూటీ డీ.ఎం.హెచ్.వో.లు, ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, డీ.ఐ.వో. పద్మజ, మండల మెడికల్ ఆఫీసర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పొదిలి ఏఎంసి చైర్మన్ గా డాక్టర్ ఇమాంస

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 16**

పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ గా మాజీ ఎంపీటీసీ, తెలుగుదేశం నాయకులు డాక్టర్ సయ్యద్ ఇమాంస నియమితులయ్యారు ఈ మేరకు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు వెలుపడ్డాయి ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన డాక్టర్ ఇమాంస మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీలో సరైన గుర్తింపు ఉంటుందన్నారు తనకు పదవి రావడానికి సహకరించిన మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కి ఆయన తన కృతజ్ఞతలు తెలియజేశారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళు లర్పించిన కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు

### – ట్రిపుల్ ఐటీ కళాశాలకు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలి : ధూళిపాళ్ల మల్లికార్జునరావు డిమాండ్



**పీసీ పల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 16**

అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలం పడమటి పల్లి గ్రామంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు ధూళిపాళ్ల వీరభద్రరావు, ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు , బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సంగరాజు సాయి మనోజ్, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈసందర్భంగా బ్రాహ్మణ సంఘం నాయకులు ధూళిపాళ్ల వీరభద్రరావు మాట్లాడుతూ అమరజీవి భాషా సంయుక్త రాష్ట్రాల ఉద్యమ నిర్మాత పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా రాష్ట్రాలు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. తెలుగు మాట్లాడే వారి కోసం తెలుగు రాష్ట్రం ఏర్పాటు చేయాలని దీక్ష చేసి తమిళుల తెలుగు వివక్షకు వ్యతిరేకంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడైన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేని అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను గుర్తించి నేడు రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని పడమటి పల్లిలో ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ధూళిపాళ్ల మల్లికార్జున రావు అన్నారు. పొట్టి శ్రీరాములు పాలేటి పల్లి రిజర్వాయర్ పేరు పెట్టడం జరిగిందని అన్నారు. పాలేటిపల్లి రిజర్వాయర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. కనిగిరిలో ఏర్పాటు చేయనున్న ట్రిబుల్ ఐటీ కాలేజీకి పొట్టి శ్రీరాములు ట్రిబుల్ ఐటీ కాలేజీగా నామకరణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని యువత ముందుకు నడవాలని బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సంగరాజు సాయిమనోజ్ అన్నారు, పొట్టి శ్రీరాములు స్మారక కేంద్రాన్ని పడమటి పల్లిలో ఏర్పాటు చేయాలని దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య కోరారు. అనంతరం పొట్టి శ్రీరాములు నివసించిన నివాసాన్ని సందర్శించారు. కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు సేవాసంఘం అధ్యక్షులు పేరం నాగ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం




**కొనకనమిట్ల పెన్ పవర్ ఏప్రిల్ 16**

మండల కేంద్రమైన కొనకనమిట్ల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందనీ ఎంపిడిఓ ఈశ్వరమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం 10:30 గంటలకు ఎంపిపి మురళీ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలియచేసారు. ఈ సమావేశంలో గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించనున్నట్లు ఎంపిడిఓ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు సకాలంలో తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని తెలిపారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ

### మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ – బాస్కెట్ బాల్ కోర్టు ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి








**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 16:**

విద్యార్థులు శ్రద్ధగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని టి ఆర్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశలు – ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నాం అని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు పాఠ్యపుస్తకాలను అందించడంలో నిర్లక్ష్యం వహించాయి. మోడల్ స్కూల్స్ విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత మూడు నాలుగు నెలలకే విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వడం జరిగేది. కానీ ప్రస్తుతం ప్రభుత్వం చదువుకునే పేదవారి పిల్లలు ఏ ఇబ్బందులూ లేకుండా చదువుకోవాలనే ఉద్దేశంతో ముందుకు పరిపాల సాగిస్తుందని తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మరియు యువ నాయకులు నారా లోకేష్ నేతృత్వంలో విద్యా రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పాదయాత్ర సమయంలో ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మొదటిసారిగా మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత నారా లోకేష్ అని తెలిపారు.పేద విద్యార్థులకు కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు అవసరమైన మెటీరియల్, నెట్ గైడెన్స్ అందిస్తామని హామీ ఇచ్చారు. గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులు కూడా కార్పొరేట్ స్కూల్స్ విద్యార్థులతో పోటీ పడగలరనే నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

మా నియోజకవర్గంలో పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఆగస్టు 15వ తేదీన ప్రోత్సహిస్తూ, కొత్త తరం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.అనంతరం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని కళాశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.బాస్కెట్ బాల్ అసోసియేషన్ దాతల సహకారంతో టి ఆర్ ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని టి.ఆర్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగూర్ వలి శాలువాతో ఘనంగా సత్కరించారు.బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఏర్పాటుకు సహకరించిన దాతలను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగూర్ వలి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, నాదెళ్ల వెంకట రమణయ్య, గడ్డం మాలకొండయ్య, మద్రిపూడి శ్రీను ఇతర ముఖ్య నాయకులు కళాశాల సిబ్బంది బాస్కెట్ బాల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సీతా సమేత కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే






**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 16**

స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం కందుకూరు పట్టణ పరిధిలోని దివివారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా సమేత కోదండరామస్వామి దేవస్థానంలో జరిగిన విగ్రహ ప్రతిష్ట మరియు మహా కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ మండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దివివారిపాలెం ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు ఎమ్మెల్యే కి ఆత్మీయ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, బిజెపి కందుకూరు నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, ఇతర ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ గయాజ్ ను పరామర్శించిన ఇంచార్జి దద్దాల, గంగసాని, యాదాల




**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్ 16.**

పట్టణానికి చెందిన వైయస్ఆర్ సీపీ మైనారిటీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ గయాజ్ ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైస్ సర్పంచ్ యాదల సాయి కిరణ్, మండల నాయకులతో కలిసి బుధవారం గయాజ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులపై ఆరాతీసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైయస్ఆర్ సీపీ నాయకులకు, కార్యకర్తలకు అన్ని వేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ చాంద్ బాషా, కో ఆప్షన్ మచ్చ నాయబ్ రసూల్, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, తుపాకుల ఆంజనేయులు రెడ్డి, తాతపూడి రాము, ఇర్రి కృష్ణారెడ్డి,పిన్నిక రత్తయ్య,రేగలగడ్డ నాగరాజు, బద్రిస్వామి రంగారెడ్డి,పోతుల రమేష్, గాజుల్లపల్లి శ్రీనివాసులరెడ్డి, మంచికంటి మధు, పబ్బత్తి సూరి, దర్శి సుబ్రహ్మణ్యం, చల్లా సుబ్బారావు, ఆవుల భాస్కర్ రెడ్డి, సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,రసూల్ ఖాన్, షేక్ మాభాష, పాలేటి ప్రేమ్ కుమార్, మద్రిరాజు, షేక్ కాలేషా, మితికాల బాలకృష్ణ, గురుస్వామి, తమ్మినేని శివరామిరెడ్డి, చింతలపూడి మల్లికార్జున రెడ్డి,మద్దెల హరీష్, బాల బ్రహ్మ చారి, బత్తుల పుల్లయ్య,సయ్యద్ షంషూర్,షేక్ నాగూర్ బాష, షేక్ వసీమ్, షేక్ ఖాజా, రసూల్, ఈర్ల శ్రీను, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

**ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వేసవి సెలవులలో ఇంటింటికి వెళ్లి విద్యార్థులు పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలి.**

**విద్యార్థుల భవిష్యత్తు విద్య ప్రాముఖ్యతను విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించి అవగాహన పెంచాలి.**

**బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలి.**

**విద్యార్థులు అర్ధాంతరంగా చదువులు మానివేయకుండా చర్యలు తీసుకోవాలి.**



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 16.**

పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కృషి చేయాలని అల్లినగరం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ మునగనూరు వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి పేర్కొన్నారు కొమరోలు మండలం అల్లినగరంలోని మండల ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించారు ఆ సమావేశానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి అధ్యక్షత వహించగా దాసరి గురుస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా ఆయన ఆ పాఠశాల లో ఐదవ తరగతి పూర్తి చేసుకుని బయటకు వెళ్తున్న విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ సదరు విద్యార్థులు అందరూ తమ హై స్కూల్లో చేరాలని పిలుపునిచ్చారు. అల్లినగరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వేసవి సెలవులలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి చిన్నారులు పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలన్నారు. అంతేగాక చిన్నారుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తు విద్య ప్రాముఖ్యత పై వారితో చర్చించి వారికి సంపూర్ణ అవగాహన కల్పించాలని ఆయన కోరారు. బడి ఈడు గల విద్యార్థులందరిని గుర్తించి వారందరూ తప్పనిసరిగా బడులలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు అంగన్వాడీ కేంద్రాలలో చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరూ మండల ప్రాథమిక పాఠశాలలో చేరే విధంగా అంగన్వాడి కేంద్రాల టీచర్లతో చర్చించాలని కోరారు. కార్యక్రమంలో ఆ గ్రామ మండల ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి ఉపాధ్యాయులు వై వెంకటేశ్వర్ రెడ్డి ఏ సురేంద్ర పి మరియశౌరి, స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు జి సంధ్యాలక్ష్మి ,సిహెచ్ శ్రీనివాసులు, తిరుమలరెడ్డి, సుధాకర్ బాబు, గోల్కొండ మహబూబ్ సుభాని బాల వెంకటరెడ్డి ,ఎన్వి నారాయణ, సిఆర్పి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## తెల్ల కారు లోదర్జాగా వస్తారు- తాళాలు వేసి ఉన్న ఇళ్ళలో దోపిడీకి పాల్పడతారు

దోపిడి దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

అపరిచిత వ్యక్తుల సంచారాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలి.

ఇళ్లకు తాళాలు వేసి దూర ప్రాంతాలకు వెళ్లేవారు సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలి.

రాత్రి వేళల్లో ఆరుబయట నిద్రించేవారు విలువైన ఆభరణాలు ధరించవద్దు.

మండల ప్రజలకు కొమరోలు ఎస్ఐ నాగరాజు సూచనలు సలహాలు హెచ్చరికలు.






**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 16**

దోపిడి దొంగలు కొత్త తరహాలో దొంగతనాలకు పాల్పడుతున్నారని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొమరోలు ఎస్సై జే నాగరాజు మండల ప్రజలకు సూచించారు. ఖరీదైన తెల్లని కారులో రావటం, ఖరీదైన దుస్తులలో గ్రామంలో సంచరించటం ,తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి వాటిని లక్ష్యంగా చేసుకొని రాత్రి వేళల్లో దోపిడీకి పాల్పడడం లాంటి సంఘటనలు ఇటీవల అక్కడక్కడ జరుగుతున్నాయని ఆయన తెలిపారు .అందువల్ల ప్రజలు ఖరీదైన కారు, ఖరీదైన దుస్తులలో వచ్చే అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని వారి కదలికలను పసిగట్టి సంచారాన్ని గుర్తించి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు. అలాగే రాత్రివేళలో ఆరు బయట నిద్రించే మహిళలు ఖరీదైన బంగారు వెండి నగలను ధరించవద్దని ఆయన సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి దూర ప్రాంతాలకు వెళ్లేవారు తప్పనిసరిగా తమ ఇండ్ల వివరాలను వివరిస్తూ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాంటి ఇళ్లపై ప్రత్యేక నిఘా పెట్టి పర్యవేక్షిస్తామని ఆయన తెలిపారు. కావున మండల ప్రజలు దోపిడి దొంగల పట్ల అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు తమ వంతుగా పూర్తి సహకారం అందించాలని ఎస్ఐ నాగరాజు కోరారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఏప్రిల్ 16**

కనిగిరి మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు పిసికేశవరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులను ఆప్కాస్ లో కొనసాగించాలన్నారు. సమ్మె కాలానికి సంబంధించిన 16 రోజుల వేతనాన్ని వెంటనే మున్సిపల్ కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు వారాంతపు సెలవులు అమలు చేయాలని కోరారు. కరోనా కార్మికులను ఆప్ కాస్ లో చేర్చాలని, బదిలీ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలని కోరారు. మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఆప్కాస్ ద్వారా ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేయడం జరుగుతుందన్నారు. సమస్యలపై వినతి పత్రాన్ని మున్సిపల్ మేనేజర్ ప్రసాద్ కు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి ఓబయ్య, జె చార్లెస్, బాలస్వామి, ఎలీషా, మార్క్, సిహెచ్ రవి, సుబ్రమణ్యం, రోజమ్మ, గురవమ్మ, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర , ఐద్వా నాయకులు ఎస్ కే బషీర తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల







**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 16**


అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలో ఎమ్ వి ఆర్ కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన ఉత్సవాలకు గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరవధిక నిరాహారదీక్ష చేసి తెలుగు వారు ఆత్మ గౌరవాన్ని చాటారని, తెలుగు మాట్లాడే వారికి ఒక రాష్ట్రం కావాలి అని చెప్పి తన ప్రాణ త్యాగం ద్వార ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని సాదించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అశోక్ రెడ్డి అయన యొక్క గొప్ప విజయాలు, పోరాటస్ఫూర్తిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నుకసాని బాలాజీ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ , కనిగిరి శాసనసభ్యులు. ఉగ్ర నరసింహారెడ్డి , వైశ్య కార్పోరేషన్ చైర్మన్ రాకేష్ , దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి , ఎరిక్షన్ బాబు కి, ఈకార్యక్రమంలో గిద్దలూరు ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థాన కమిటీ సభ్యులు ఈ కుసుమ హరనాధ దేవస్థాన కమిటీ సభ్యులు సత్య సాయి ధ్యాన మండలి సభ్యులు అవోపా సభ్యులు విట్టా సుబ్బరత్నం టీం సభ్యులు , ఆర్యవైశ్యులు అందరూ తరలివెళ్లి పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.

## కొమరోలులోని ఆధార అప్డేట్ కేంద్రంలో నిలిచిపోయిన సేవలు

మార్చి 10వ తేదీ నుంచి పనిచేయని ప్రింటర్ -తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు చిన్నారులు.

రేషన్ కార్డులకు ఈ కేవైసీ చేయించడానికి ఆధార్ అప్డేట్ తప్పనిసరి చేసిన ప్రభుత్వం.

గత్యంతరం లేక తాటిచర్ల లోని గ్రామ సచివాలయానికి వెళ్లి ఆధార్ అప్డేట్ చేయించుకుంటున్న కొమరోలు ,పరిసర గ్రామాల ప్రజలు.



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 16**

కొమరోలు గ్రామ సచివాలయం1 లో ఏర్పాటుచేసిన ఆధార అప్డేట్ కేంద్రం మార్చి నెల 10వ తేదీ నుంచి పనిచేయక నిరుపయోగంగా మారింది, దీనితో కొమరోలు పట్టణంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రేషన్ షాపులలో కార్డులోని కుటుంబ సభ్యులందరూ ఈ నెలాఖరులోగా తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవలసి ఉన్నది. దీనితో ఐదు సంవత్సరాలు పైబడిన చిన్నారులందరికీ కూడా ఈ కేవైసీ తప్పనిసరి చేశారు. అందువల్ల తమ చిన్నారులకు ఆధార్ అప్డేట్ చేయించుకునేందుకు ప్రజలు గ్రామ సచివాలయాల్లోని ఆధార్ అప్డేట్ కేంద్రాలకు వెళ్తున్నారు .కొమరోలు మండలంలో తాటిచెర్ల, కొమరోలు గ్రామ సచివాలయంలో మాత్రమే ఆధార్ అప్డేట్ కేంద్రాలు ఏర్పాటు చేశారు .అయితే కొమరోలు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార అప్డేట్ కేంద్రంలోని ప్రింటర్ గత నెల రోజులుగా మొరాయించటంతో ఆధార్ అప్డేట్ సేవలు నిలిచిపోయాయి. దీనితో కొమరోలు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక వ్యయ ప్రయాసలను భరిస్తూ, కొమరోలుకు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాటిచెర్ల లోని గ్రామ సచివాలయానికి వెళ్లి ఆధార్ అప్డేట్ సేవలు పొందవలసి వస్తున్నది .అయితే తాటిచెర్ల లోని గ్రామ సచివాలయానికి ఆధార్ అప్డేట్ చేయించుకునేందుకు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నందువలన రద్దీ ఎక్కువై తాటిచర్ల గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ ఇబ్బందులు పడుతున్నాడు. అంతేకాక సర్వర్లు కూడా సక్రమంగా పనిచేయకపోవడంతో సకాలంలో వినియోగదారులకు సేవలు అందించడంలో కూడా ఇబ్బందులు పడుతున్నాడు .అందువల్ల రోజుకు 30 మందికి మాత్రమే ఆధార్ అప్డేట్ సేవలు అందించేందుకు నిర్ణయించుకొని తరలివచ్చిన ప్రజలకు టోకన్లు ఇస్తూ వారికి ఆధార్ అప్డేట్ సేవలు అందిస్తున్నారు .తాటిచెర్లలోని ఆధార్ అప్డేట్ కేంద్రానికి చిన్నారులతో కలసి వెళుతున్న ప్రజలకు ఆధార్ అప్డేట్ చేయించుకోవడానికి టోకన్లు దొరకక మూడు నాలుగు రోజులు కూడా సమయం పడుతున్నదనిదని ,దీనితో తమ చిన్నారులతో తాటిచెర్ల గ్రామ సచివాలయానికి రాకపోకలు సాధించలేక తాము తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని ప్రజలు చెబుతున్నారు. కొమరోలు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ అప్డేట్ కేంద్రంలో సేవలు నిలిచి పోవటానికి గల కారణాలపై కొమరోలు గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి బ్రహ్మయ్యను పెన్ పవర్ ప్రతినిధి వివరణ కోరగా, ఆధార్ అప్డేట్ కేంద్రంలోని ప్రింటర్ గత నెల పదవ తేదీన మరమ్మతుల గురి అయిందని, విషయాన్ని జిల్లా అధికారులకు తెలియజేయగా, ఇటీవల వారు మరో ప్రింటర్ను పంపించారని తెలిపారు. అయితే అధికారులు పంపించిన ప్రింటర్ లో ఏర్పడిన సాంకేతిక లోపాల కారణంగా అది కూడా కూడా పనిచేయక మొరాయించిందని, అందువల్ల ఆధార్ అప్డేట్ కేంద్రంలో సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయని వివరించారు. త్వరలో మరో ప్రింటర్ తెప్పించి ప్రజలకు ఆధార్ సేవలు కొనసాగించేందుకు కృషి చేస్తున్నట్లుగా బ్రహ్మయ్య తెలిపారు.

## గొప్ప సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు

అల్లినగరం హైస్కూల్లో ఘనంగా కందుకూరి వీరేశలింగం పంతులు జయంతోత్సవ వేడుకలు.

కందుకూరి వీరేశలింగం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రధానోపాధ్యాయులు గురు స్వామి ఉపాధ్యాయులు.





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 16.**

కందుకూరి వీరేశలింగం పంతులు గొప్ప సంఘసంస్కర్త అని ఆయన చేసిన సంస్కరణలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అల్లినగరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి పేర్కొన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని పురస్కరించుకొని బుధవారం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ హై స్కూల్లో బుధవారం కందుకూరి జయంతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హెడ్మాస్టర్ దాసరి గురుస్వామి అధ్యక్షత వహించారు. కందుకూరి వీరేశలింగం పంతులు చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు గురు స్వామి ,ఉపాధ్యాయులు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం గురుస్వామి మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు సమాజంలోని మూఢనమ్మకాలను, మూఢవిశ్వాసాలను, సాంఘిక దురాచారాలను పారద్రోలి స్వచ్ఛమైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, సతీసహగమనం లను వ్యతిరేకించి, వాటిని సమూలంగా నిర్మూలించేందుకు కృషి చేశారని తెలిపారు .వితంతు వివాహాలను ప్రోత్సహించిన గొప్ప సంఘసంస్కర్త అని వివరించారు. ఆ పాఠశాల తెలుగుపాధ్యాయిని కొత్తపల్లి సుజాత మాట్లాడుతూ వీరేశలింగం పంతులు వితంతు శరణాలయాలను స్థాపించారని, సంఘసేవయే దైవ సేవ అని భావించి ప్రజలకు మెరుగైన సేవలు అందించారన్నారు .కన్యాశుల్కం, వరకట్నం మహా పాపమని ,వాటిని వ్యతిరేకించి వాటి నిర్మూలనకు ఎంతో కృషి చేసిన మహనీయుడు కందుకూరి వీరేశలింగం పంతులు అని వివరించారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆమె పిలుపునిచ్చారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వెంకటనారాయణ ,కోటేశ్వరరావు, సుజాత ,ప్రకాశరావు ,చంద్రమోహన్, శివరాం, గురువయ్య ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలి







**పొన్నలూరు, పెన్ పవర్ ఏప్రిల్ 16**

మండల కేంద్రమైన అంగనవాడి కేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన బుధవారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. రమాదేవి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆహారం, విశ్రాంతి, వ్యాయామం, ఆరోగ్య సంరక్షణ వంటి విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోజు అల్పాహారం, ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినాలని, నీరు ఎక్కువగా తాగాలని, ఆకుకూరలు పండ్లు, పాలు, తీసుకోవాలని, నిద్రపోయేటప్పుడు వీలైతే ఎడమవైపు పడుకోవాలని ఆమె తెలిపారు అనంతరం గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎం మధురవాణి, కే రాధ, ఎస్.కె గౌస్య, ఏ డబ్ల్యు హెచ్. ఎస్ హెచ్ షాజ్మా, ఏఎన్ఎం హరిత, పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న సిఐ భీమా నాయక్



**పామూరు, పెన్ పవర్ ఏప్రిల్16.**

వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ భీమా నాయక్ స్థానిక నెల్లూరు రోడ్డు నందు బుధవారం వరుస దొంగతనాలపై ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచనల మేరకు పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా మీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు. కొత్త వాహనాలు అనుమానాస్పదంగా సంచరిస్తున్న స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. ఇంటి మేడ పైన పడుకునీ నిద్రించే సమయములో ఇంటికి తాళాలు సరిగా వేశారో లేదో మరొకసారి చూసుకోవాలన్నారు. వాహనాలు మైనర్ పిల్లలకు వాహనాలు నడిపితే వాహనం ఎవరి పేరు పైన ఉంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుని, కేసు నమోదు చేస్తానని సిఐ భీమ నాయక్ వాహనదారులకు హెచ్చరించారు.

## మనవడి ఈత సరదా తీర్చను వెళ్లి అనంతలోకాలకు

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 16**

తన మనవడి కి ఈత నేర్పించేందుకు తాత మనవాడిని తీసుకొని గిద్దలూరు సమీపంలోని తిమ్మాపురం గ్రామం వద్ద గల ఒక స్విమ్మిగ్ పూలకు చేరుకొని ఈత నేర్పుటూ హృద్రోగం తో మృత్యువాత పడ్డసంఘటన బుధవారం చోటుచేసుకుంది. గిద్దలూరు మండలం నరవ గ్రామానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి గుర్రపుకొండ నరసింహులు ( 75) బుధవారం నాడు ఉదయం తన మనవడు ఋత్విక్ కు ఈత నేర్పించేందుకు తిమ్మాపురం గ్రామ సమీపంలో గల ఒక స్విమ్మింగ్ పూల్ కు తీసుకొచ్చాడు. మనవడు ఋత్విక్ ను స్విమ్మింగ్ పూల్ లోదించి ఈత నేర్పుతున్నసమయంలో ఆకస్మికంగా గురపుకొండ నరసింహులుకు ( 75) నీటిలోనే గుండెపోటు కన్పించింది. దాంతో నరసింహులు నీటిలో మునిగిపోయారు , మనవడు ఋత్విక్ తాత అని కేకలు వేయటం తో ప్రక్కన ఉన్నవారు గమనించే లోగానే నరసింహులు మృతి చెందాడు. కుటుంభ సభ్యులు సమాచారం అందించి మృతదేహాన్నీ స్వగ్రామం నరవకు తరలించారు. మృతుడు తన పదవి విరమణ అనంతరం నిత్యం సామాజిక సేవలోఉంటున్నాడు , మానవతా సంస్థలో క్రియాశీలకంగా పాల్గొంటున్నారు. నరవ గ్రామంలో కొండపై మొక్కలు నాటి పెంచటం అలవాటు చేసుకున్నారు. అనేక సామాజిక కార్యక్రమాలో పాల్గొంటూ పలువురికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. మనవడి ఈత కోరిక తీర్చేందుకు వచ్చి అనంత లోకాలకు వెళ్లారు. నరసింహులు మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. పలువురు తమ ప్రగాఢ సంతాపం తెలిపి నివాళులు అర్పిస్తున్నారు.

## ఐఐటి ఫౌండేషన్ టాలెంట్ టెస్ట్‌లో ఏ.ఎం.జి విద్యార్థుల ప్రతిభ



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 16:** పట్టణంలోని స్థానిక ఏఎంజి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వార్షిక ఐఐటి ఫౌండేషన్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంజి ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ.ఎం.జి పాఠశాలలో 6,7 మరియు 8 వ తరగతుల వారికి రెగ్యులర్ క్లాసులతోపాటు ఐఐటి క్లాసులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలియజేయడం జరిగింది. ఈ ఐఐటి ఫౌండేషన్ టాలెంట్ టెస్ట్ లో విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభను కనపరచడం జరిగింది అని,మంచి ప్రతిభను కనపరచినటువంటి విద్యార్థులకు ఏ ఎం జి సంస్థ డైరెక్టర్ మెమెంటో మరియు సర్టిఫికెట్లు బహుకరించడం జరిగింది. భవిష్యత్తులో వీరంతా బాగా చదివి అత్యున్నత శిఖరాలను అందుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంజి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కృపాదానం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ముఖ్యమంత్రి కష్టాన్ని, ఆలోచనల్ని
# అధికారులు గుర్తించకపోతే ఎలా?

సమస్య పరిష్కరించకుండా చేసినట్టు ప్రజల్ని నమ్మించి చంద్రబాబు కష్టంపై నీళ్లు చల్లకండి: ప్రత్తిపాటి

కేవలం దోపిడీ కోసమే గత పాలకులు ఒక్క మండలంలో 17 వేల ఎకరాల రైతుల భూముల్ని నిషేధిత భూముల్లో చేర్చారు : ప్రత్తిపాటి

తమ సమస్యను రైతులు గుర్తించే వరకు అధికారులు ఉదాసీనంగా ఉంటే ఎలా? : ప్రతిపాటి

ప్రజాసమస్యల పరిష్కారవేదికలపై ప్రజలిచ్చే అర్జీల పరిష్కారంపై అధికారుల తీరుపై అసహనం వ్యక్తంచేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన -4 సత్ఫలితాలు ఇవ్వాలంటే ప్రవాసాంధ్రులు మార్గదర్శులుగా మారాలి : ప్రత్తిపాటి.









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 16:**

గత ప్రభుత్వ భూ తప్పిదాలు.. రెవెన్యూ సమస్యలు నేడు రైతుల మెడకు చుట్టుకొని వారిని ఇబ్బంది పెడుతున్నాయని, ప్రజల సమస్యల్ని సరైన విధంగా పరిష్కరించకుండా, చేసినట్టు ప్రభుత్వాన్ని నమ్మించే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల్ని అధికారులకు తెలియచేస్తామని, అలానే మీ దృష్టికి కొన్ని సమస్యలు వస్తాయని, అవన్నీ కచ్చితంగా పరిష్కరించబడితేనే మీకు, మాకు, ప్రభుత్వానికి ప్రజల్లో మంచిపేరు వస్తుందనే వాస్తవాన్ని అధికారయంత్రాంగం గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. నాదెండ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న మాజీమంత్రి దృష్టికి రైతులు తమ భూములు నిషేధిత జాబితాలో చేర్చడంపై ఫిర్యాదు చేశారు. రైతులు తెలియచేసిన సమస్యపై ప్రత్తిపాటి తీవ్రంగా స్పందించారు. అప్పటికప్పుడే 17వేల ఎకరాల నిషేధిత జాబితాపై పల్నాడు కలెక్టర్ని ఫోన్ లో సంప్రదించిన ఆయన సమస్యపరిష్కారంపై దృష్టి పెట్టి, రైతులకు న్యాయంచేయాలన్నారు. మాజీమంత్రి సూచనపై స్పందించిన కలెక్టర్, పూర్తి సమాచారం తెలుసుకొని సమస్య పరిష్కారానికి అన్నిచర్యలు తీసుకుంటానని చెప్పారు.

**కేవలం దోపిడీ కోసమే 17 వేల ఎకరాల రైతుల భూములు నిషేధిత జాబితాలోకి చేర్చారు..**

గత ప్రభుత్వం చేసిన అసమగ్ర, అసంబద్ధ భూ సర్వేవల్ల ఒక్క నాదెండ్ల మండలంలోనే రైతుల భూములు 17 వేల ఎకరాలు నిషేధిత భూముల జాబితాలోకి (22ఏ, ఇనామ్) చేర్చబడ్డాయని, రైతులు సమస్యను గుర్తించేవరకు అధికారులు ఏంచేస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతుల సమక్షంలోనే ప్రత్తిపాటి సమస్యను పల్నాడు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నిషేధిత జాబితాలో చేర్చడంతో భూములు సాగుచేసుకోవడానికి అసలు హక్కుదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రత్తిపాటి కలెక్టర్ ను కోరారు. సమస్యను మండలస్థాయి అధికారులు గుర్తించకపోవడంపై ప్రత్తిపాటి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇంత తీవ్రమైన సమస్యపై అధికారులు దృష్టి పెట్టకపోతే ఎలాగన్న ఆయన మూలాల్లోకి వెళ్లి, పరిష్కారమార్గాలు వెతకాలని యంత్రాంగానికి సూచించారు. తీవ్రమైన సమస్యలు పరిష్కరిస్తేనే అధికారుల పనితీరు ఏంటో ప్రజలకు తెలుస్తుందని, ఉదాసీనంగా వ్యవహరించకుండా తక్షణమే సమస్యపై తక్షణమే దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి ఆదేశించారు.

**సమస్యలు పరిష్కరించకుండా చేసినట్టు నివేదికలు పంపడం సరైన పద్ధతి కాదు...**

ఒక ప్రణాళిక, సరైన ఆలోచన లేకుండా కేవలం మొక్కుబడిగా గత పాలకులు చేసిన భూ సర్వే రాష్ట్రవ్యాప్తంగా సమస్యల్ని తీసుకొచ్చిందన్నారు. జరిగిన దాని గురించి ఆలోచించకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికి మనమేం చేయాలనే దానిపై అధికారులు దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలు ఇచ్చే అర్జీలను బుట్టదాఖలు చేస్తే సహించేది లేదని, అలానే సమస్యల్ని సరిగ్గా పరిష్కరించకుండా, పరిష్కారం చేసినట్టు ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి నివేదికలు పంపడం ఎంతమాత్రం సరైన పద్ధతి కాదని ప్రత్తిపాటి అధికారయంత్రాగానికి స్పష్టంచేశారు.

**ప్రజలకు న్యాయం చేస్తేనే అధికారులకు, ప్రభుత్వానికి ప్రజల్లో మంచిపేరు..**

చేయగలిగే పనులు చేయకుండా, కాలయాపనతో ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేయవద్దని, చంద్రబాబు కష్టాన్ని అధికారులు కూడా అర్థం చేసుకోవాలని ప్రత్తిపాటి హితవుపలికారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని తెలిసి, ప్రజలు పనులు మానుకొని దూరాభారాల్ని భరిస్తూ తమ సమస్యలు పరిష్కరిస్తారనే నమ్మకంతో వస్తారని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. సాంకేతిక ఇబ్బందులు, క్షేత్రస్థాయి సమస్యలున్నా.. వాటిని అధిగమించే ప్రయత్నం చేయాలన్నారు. గ్రీవెన్స్ అంటే తమ సమస్యలు కచ్చితంగా పరిష్కారం అవుతాయనే నమ్మకం, విశ్వాసం ప్రజల్లో కలిగేలా అధికారులు వారికి న్యాయం చేస్తేనే మీతోపాటు పాలకులకు మంచిపేరు వస్తుందని మాజీమంత్రి స్పష్టం చేశారు.

**అనధికార లే అవుట్లను ఉపేక్షించవద్దు..**

అనధికార లే అవుట్లను ఉపేక్షించేది లేదని, ప్రజల్ని మోసగించి తాము లబ్ధిపొందుదామనే వారిని ఉపేక్షించడం ఎంతమాత్రం సరైంది కాదని ప్రత్తిపాటి అధికారులకు స్పష్టంచేశారు. నియోజకవర్గంలోని అనధికార లే అవుట్లను ప్రత్యేక డ్రైవ్ ద్వారా గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి అదికారుల్ని ఆదేశించారు. నిబంధనల ప్రకారం లే అవుట్లు వేసి, మార్గదర్శకాల ప్రకారం అన్నివసతులతో అభివృద్ధి చేస్తే ప్రజలు ఎందుకు ఫిర్యాదు చేస్తారని ప్రత్తిపాటి ప్రశ్నించారు.

**పేద కుటుంబాల్ని ఆదుకోవడం .. బాధ్యతగా భావించండి...**

విదేశాల్లో ఉండేవారు పేద కుటుంబాలను దత్తత తీసుకొని పేదల జీవితాలు మార్చడమనే గొప్ప ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దాన్ని వివిధ రంగాల్లో స్థిరపడి, ఆర్థికంగా బలపడిన వారు తమ బాధ్యతగా భావించాలని ప్రత్తిపాటి తెలిపారు. గ్రామాలకు చెందిన ప్రవాసాంధ్రులు తమఊళ్లలో ఉండే పేదలకు చేయాల్సిన సాయం చేయాలని, అప్పుడే ముఖ్యమంత్రి తలపెట్టిన %ఆ%-4 విధానం సత్ఫలితాలు ఇస్తుందన్నారు. ఒక్కొక్కరు ఒకటి నుంచి 2 లేదా3 కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. పేద కుటుంబాలను దత్తత తీసుకునేవారిని ముఖ్యమంత్రికి పరిచయం చేసి, వారికి తగిన గుర్తింపు వచ్చేలా చూస్తానని ప్రత్తిపాటి తెలిపారు.

**అధికారులు ఇతర సిబ్బంది తమపనితీరు మార్చుకోకుంటే చర్యలు తీసుకుంటాను...**

నియోజకవర్గంలోని రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్.. ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది తమ పనితీరు మార్చుకోవాలని, ప్రజల నుంచి కూటమి నాయకులు నుంచి ఫిర్యాదులు వస్తే వారిపై చర్యలు తీసుకుంటానని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజాప్రతినిధులైన తామైనా.. అధికారులైనా ప్రజలకు సేవచేయడానికే ఉన్నామనే వాస్తవాన్ని విస్మరించడం ఎవరికీ మంచిదికాదని ప్రత్తిపాటి హితవుపలికారు. కార్యక్రమంలో అధికారులు తహశీల్దార్ రమణ, ఎంపీడీవో స్వరూప రాణి, ఎంపీపీ తలతోటి రాణి, విద్యుత్ ఏ.డి కొండలు, సి.ఐ సుబ్బానాయుడు, నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, నల్లమోతు హరిబాబు, మొగిలి నాగలక్ష్మి, గంగా శ్రీనివాసరావు , హిమవంత్ రావు, కందుల రమణ, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఇండస్ వ్యాలీ పబ్లిక్ స్కూల్ కు ప్రభుత్వ గుర్తింపు



**పెన్ పవర్, ఏప్రిల్ 16, అద్దంకి**

నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం పరిధిలో ఉన్న నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి ఇండస్ ర్యాలీ పబ్లిక్ పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి గుర్తింపు లభించిందని పాఠశాల కరస్పాండెంట్ యశోద శివారెడ్డి తెలిపారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం బోధించుటకు ప్రభుత్వం నుండి గుర్తింపు లభించింది అని తెలిపారు. ఈ పాఠశాలను ఉన్నత లక్ష్యంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు మంచి బోధన తో విద్యా అందించి వారిని ఉన్నత శిఖరాలకు ప్రోత్సహించే విధంగా విద్యా బోధనలు ఉంటాయని శివారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పలనాటి రాజేశ్వరి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు బిల్లు సవరణకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

### వక్ఫ్ బోర్డు బిల్లు సవరణ ముస్లింలకూ తీరని అన్యాయం



**పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ 16:**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లు సవరణకు వ్యతిరేకంగా కారంపూడిలో ముస్లింలు నిరసన ర్యాలీ నిర్వహించారు. బుధవారం స్థానిక చెక్ పోస్ట్ నుంచి ప్రారంభమైన ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ కూ వినతి పత్రం అందజేశారు. మైనార్టీ నాయకులు మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు బిల్లు సవరణ ముస్లింలకూ తీరని అన్యాయం అని అన్నారు. వక్ఫ్ బోర్డ్ చట్టం ముస్లిం ఆస్తులపై అన్యాయం చేస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ వెనక్కి తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ముస్లిం పెద్దలు, యువత తదితరులు పాలుగోన్నారు.